31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 02 ఏప్రిల్ 2026 పేజీలు : 8

## పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం



చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 1 : ఇటీవల కురిసిన ఆకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు యుద్ధ ప్రాతిపాదికన అంచనాలు తయారు చేయాలని రాష్ట్ర సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం భీమరాజు పల్లి గ్రామంలో ఆకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను మంత్రి లక్ష్మణ్ కుమార్ వ్యవసాయ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఆకాల వర్షాలకు జగిత్యాల జిల్లాలో 6160 ఎకరాల్లో మామిడి పంట, 1029 ఎకరాల్లో వరి, 1520 ఎకరాల్లో మొక్కజొన్న, 581 ఎకరాల్లో నువ్వు పంటలు దెబ్బ తిన్నట్టు అధికారులు ప్రాథమిక అంచనా వేశారని మంత్రి తెలిపారు. పంటలు నష్టపోయిన -2లో

### తల్లిదండ్రులు అంటే భయం

# భక్తి ఉండటానికే చట్టం

- ఫిర్యాదు చేసిన 60 రోజుల్లో సమస్య పరిష్కారం
- రాష్ట్ర వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 1 : అనేక కష్టనష్టాలకు ఓర్చి పిల్లలను ప్రయోజకులను చేస్తే వృద్ధాప్యంలో తల్లి దండ్రుల పోషణ మరచిపోవడంతో వారు ఇబ్బంది పడుతున్నారని అలాంటి వారి కోసం ప్రభుత్వం తెలంగాణ ఉద్యోగుల తల్లిదండ్రుల సంరక్షణ మరియు పర్యవేక్షణ చట్టం 2026 తీసుకువచ్చామని రాష్ట్ర వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల తల్లిదండ్రుల సంరక్షణ పర్యవేక్షణ చట్టంపై జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్, ట్రాన్స్ జెండర్స్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజర య్యారు. ఈసందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పోషణ పరిరక్షణ పట్టించుకోని కొడుకు లకు భయం భక్తి ఉండటానికి కొత్త చట్టం తీసుకు వచ్చామని మంత్రి లక్ష్మణ్ తెలిపారు. బాధిత తల్లి దండ్రులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసే 60 రోజుల్లో విచారణ జరిపి న్యాయం చేస్తారని మం త్రి తెలిపారు. కొత్త చట్టం ప్రభుత్వ ఉద్యో గులతో పాటు ప్రైవేటు సంస్థలో పనిచేస్తు న్న ఉద్యోగులకు, ప్రజాప్రతినిధులకు -2లో

### దళితుల సమస్యల పరిష్కారానికి

# అత్యంత ప్రాధాన్యం

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 1 : ఏప్రిల్ 5వ తేదీన మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ ఏప్రిల్ 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ముసు పెన్నడూ జరగని విధంగా కరీంనగర్లో అత్యంత వైభవంగా జరుపుకుందామని చొప్పదండి ఎమ్మెల్యే, బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మహనీయుల జయంతి ఉత్సవాల నిర్వహణలో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచేలా కృషి చేద్దామన్నారు. ఈ వేడుకలు విజయవంతానికి ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు.బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో మహనీయులు బాబు జగ్జీవన్ రామ్, బిఆర్ అంబేద్కర్ జయంతోత్సవాల నిర్వహణపై చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్ తో పాటు పలువురు అధికారులు దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మేడిపల్లి -2లో

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 1: అకాల వర్షంతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి టి.జీవన్రెడ్డి అన్నారు. బుధవారం సారంగాపూర్ మండలంలోని అర్పపల్లి, పెంబట్ల గ్రామాల్లో ఇటీవలే కురిసిన అకాల వర్షాలకు నెలకొరిగిన మొక్కజొన్న, నువ్వులు, కూరగాయల పంటలను ఆయన స్థానిక నాయకులు, రైతులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు చరవాణిలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి అడ్లూరితో ఆయన మాట్లాడుతూ జిల్లాలో అకాల వర్షంతో జగిత్యాల నియోజకవర్గంతో పాటు ధర్మపురి నియోజకవర్గంలో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. జన్మదిన కానుకగా రైతులు ఎవరు అధైర్యపడవద్దని ప్రకటన చేసి కలెక్టర్ తో నివేదిక తెప్పించుకొని ప్రభుత్వ పరంగా త్వరగా పరిహా రం అందేలా చూడాలని కోరారు. పంటల బీమా పథకం అమలు చేస్తే కొంత రైతుకు ఊరట కలిగే అవకాశం ఉండేదని, ప్రభుత్వం వెంటనే పంటల బీమా పై దృష్టి పెట్టాలని, ప్రభుత్వం రైతును ఆదు కున్నప్పుడే రైతాంగం పై ఆధార పడి ఉన్న రైతు కూలీలకు ఉపాధి కలిగించిన వాళ్ళం అవుతామని తెలిపారు. అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 20 వేలు చెల్లించాలని కోరారు. ప్రతి రైతుకు పరిహారం చెల్లించడా నికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి తెలిపారు. పెట్టుబడులు పూర్తయి పంట చేతికి వచ్చే సమ యంలో ఇలా నష్టపోవ డం చాలా బాధాకరమని మంత్రి అన్నారు. అధికారులు నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం ఇవ్వాలన్నారు.

## తెలంగాణను నిర్లక్ష్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 1 : కేంద్ర ప్రభుత్వం తెలంగా ణను ఏమాత్రం పట్టించుకోవడంలేదని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ పార్ల మెంట్లో సభ దృష్టికి తీసుకువ చ్చారు.పార్లమెంట్‌లో మాట్లాడిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ తెలంగాణ హక్కులు, నీళ్లు, నిధులు, నియామకాల అంశాలపై విస్తృతంగా ప్రస్తావించారు. 1969 తెలంగాణ ఉద్యమాన్ని గుర్తుచేస్తూ, అప్పటి పోరాట స్ఫూర్తి ఇప్పటికీ అవసరమేనని అన్నారు. ఆ సమయంలో కాకా వెంకట స్వామి సహా అనేక మంది నాయకులు తెలంగాణ కోసం చేసిన త్యాగాలను స్మరించారు.“నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందనే కారణంతోనే ఉద్యమం జరిగింది. కానీ ఈ రోజు వరకు ఇచ్చిన హామీలు పూర్తిగా అమలు కాలేదు” అని ఆయన పేర్కొన్నారు.నీటి అంశంలో ముఖ్యంగా కృష్ణా నది మరియు గోదావరి నది నీటి నిర్వహణపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిపాదిత బంకచర్ల ప్రాజెక్టు అమల్లోకి వస్తే, తెలంగాణకు హక్కుగా రావాల్సిన సుమారు 200 టీఎంసీల నీరు మళ్లించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దీని ప్రభావంతో ఉత్తర తెలంగాణ, ముఖ్యంగా పెద్దపల్లి ప్రాంతం ఎండబారే పరిస్థితి తలెత్తుతుందని రికార్డులో ఉంచాలని కోరారు.కేంద్ర నిధుల కేటాయింపులో అసమానత ఉందని విమర్శిస్తూ, తెలంగాణను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. రైల్వే ప్రాజెక్టుల -2లో

## మంత్రి అడ్లూరికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ చైర్‌పర్సన్



**చురకలు విలేకరి, జగిత్యాల,ఏప్రిల్ 1 :** రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం ఆయనను జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరికి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యేను కలిసిన నూతన ఏఎంసి కార్యవర్గం



**చురకలు విలేకరి,జగిత్యాల,ఏప్రిల్ 1 :** జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కమిటి నూతన కార్యవర్గ సభ్యులు బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్గా నియమితులైన గడ్డం నారాయణ, వైస్ చైర్మన్ సయ్యద్ అఖిల్, కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే డా.సంజయ్ ను ఏఎంసి కార్యవర్గ సభ్యులు శాలువాతో సన్మానించి తమ నియమాకానికి సహకరించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యేను కలిసిన జగిత్యాల క్లబ్ సెక్రటరీ



**చురకలు విలేకరి,జగిత్యాల,ఏప్రిల్ 1 :** జగిత్యాల క్లబ్ కు ఇటీవలే జరిగిన ఎన్నికల్లో క్లబ్ సెక్రటరీగా విజయం సాధించిన పులి రాము బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌ను శాలువాతో సన్మానించగా, నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ బొడ్ల జగదీశ్వర్, కోశాధికారి పేరాల వెంకటేశ్వరరావు, క్రీడ కార్యదర్శి జంగిలి శశికాంత్ రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణను నిర్లక్ష్యం...

**మొదటి పేజీ తరువాయి...**కటాయింపులో కూడా నిధుల పంపిణీ సమానంగా జరగడం లేదని పేర్కొన్నారు. విమానాశ్రయాల విషయంలో కూడా తీవ్ర అసమానత ఉందని ఆయన ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్‌లో అనేక విమానాశ్రయాలు ఉండగా, తెలంగాణలో మాత్రం పరిమిత సదుపాయాలే ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా పెద్దపల్లి ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని ఎన్నోసార్లు డిమాండ్ చేసినప్పటికీ పురోగతి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు కారణంగా భద్రాచలం, కొత్తగూడెం ప్రాంతాల్లో వెనుకజల సమస్యలు తీవ్రమవుతున్నాయని, దాదాపు రెండు లక్షల మంది ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల విషయంలో పరిశ్రమల మార్గం, అర్ధవాహక తయారీ కేంద్రం వంటి ప్రాజెక్టులు తెలంగాణకు రావాల్సి ఉండగా ఇతర ప్రాంతాలకు మళ్లుతున్నాయని అన్నారు. రైతులు, ప్రజలు నష్టపోతున్నారని పేర్కొన్నారు. "తెలంగాణ హక్కుల విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. ఈ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి" అని ఎంపీ స్పష్టం చేశారు.

# దళితుల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం

**మొదటి పేజీ తరువాయి...** సత్యం మాట్లాడుతూ మునుపెన్నడూ జరగని విధంగా ఈసారి మహనీయుల జయంతి ఉత్సవాలను అత్యంత వైభవంగా జరుపుకుందామని పేర్కొన్నారు. మహనీయుల విగ్రహాల వద్ద అధికారులు అన్ని రకాల సదుపాయాలు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అందరం కలిసికట్టుగా ఉంటూ రోల్ మోడల్ గా నిలిచేలా వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించుకుందామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్ ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఏప్రిల్ 2న జరిగే గ్రామసభల్లో మహనీయుల జయంతి ఉత్సవాల విజయవంతం కోసం ప్రజలకు వివరించాలన్నారు. ఇందుకు అధికారుల ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.. ఉత్సవాలకు హాజరయ్యే వారందరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఇబ్బంది లేకుండా మహనీయులను ఘనంగా గౌరవించుకుందామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రామాట్లాడుతూ మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకునే మంచి అవకాశం వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవాలకు హాజరయ్యే ప్రజలు కుల సంఘాల ప్రతినిధులు అందరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలల్లో మహనీయుల జీవిత చరిత్రపై క్విజ్ వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా వారి జీవిత చరిత్ర పై వీడియోలు ప్రదర్శిస్తామన్నారు. గ్రామాలు పట్టణాల్లో మహనీయుల విగ్రహాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతామన్నారు. దళితుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. తిమ్మాపూర్ లో మహనీయుల విగ్రహాల ప్రారంభానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. దళితులకు సంబంధించిన సమస్యలను ప్రత్యేక కేసుగా పరిగణించి పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఏప్రిల్ 2న జరిగే గ్రామసభల్లో జయంతి ఉత్సవాల విజయవంతం పై ప్రజలందరికీ అధికారులు అవగాహన కల్పిస్తారని తెలిపారు. జయంతి ఉత్సవాలు పెద్ద ఎత్తున విజయవంతం అయ్యేలా అన్ని రకాలుగా సహకరిస్తామని పేర్కొన్నారు. దళిత సంఘాలు ప్రతినిధుల అభిప్రాయాలను అన్నింటినీ పరిగణన లోకి తీసుకొని ముందుకెళ్తామన్నారు. వారు చెప్పిన అన్ని అంశాలను నోట్ చేసుకొని జయంతో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. పలువురు దళిత సంఘాల నాయకులు జయంతి ఉత్సవాల నిర్వహణపై మాట్లాడారు. పలు సూచనలు చేశారు.

ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్ హుజురాబాద్ ఆర్డీవోలు కే మహేశ్వర్ రమేష్ బాబు కరీంనగర్ టౌన్ ఏసిపి వెంకటస్వామి, ఇన్చార్జి డిప్యూటీ డైరెక్టర్ సోషల్ వెల్ఫేర్ వై తిరుపతిరావు అధికారులు దళిత సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు అంటే భయం...

**మొదటి పేజీ తరువాయి...** సైతం చట్టం వర్తిస్తుందని మంత్రి తెలిపారు. అసెంబ్లీలో, మండలిలో బిల్లు ప్రవేశ పెట్టడానికి అవకాశం రావడం సంతోషంగా భావిస్తున్నట్లు మంత్రి తెలి పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అనేక రకాలుగా ఆలోచన చేసి కొత్త చట్టం తీసుకు వచ్చారని మంత్రి తెలిపారు. చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని మంత్రి అన్నారు. కొత్త చట్టాన్ని అమలు చేయడానికి పోలీసుల సహకారం తీసుకోవాలని మంత్రి సూచించారు. చట్టం అమలు పై రాష్ట్ర డీజీపీ తో పాటు జిల్లా పోలీసు అధికారులకు తాను లేఖ రాస్తానని మం త్రి తెలిపారు. రాష్ట్రంలో తీసుకు వచ్చిన తెలంగాణ ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ-జవాబు దారీతనం మరియు పర్యవేక్షణ చట్టం 2026 దేశంలో ఎక్కడ లేని చట్టం అని రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజా అన్నారు. అస్సాం రాష్ట్రంలో ఉన్న చట్టం కంటే అనే పదునైన చట్టమని శైలజా అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు రిజిస్టర్ అయిన ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు సైతం చట్టం వర్తిస్తుందని శైలజా తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో 32 లక్షల మంది వయోవృద్ధులు ఉన్నారని ప్రస్తుతం వీరి సంఖ్య 48 లక్షల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నామని శైలజా వివరించారు. తల్లిదండ్రులను కొడుకులు పట్టించుకోకుండా జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేసే విధంగా చట్టాన్ని రూపొందించామని ప్రత్యేక ఆఫిలెట్ అధికారిని నియమించమని శైలజా తెలిపారు. ఉద్యోగులతో పాటు ప్రజాప్రతినిధులు సైతం చట్టం పరిధిలోకి వస్తారని శైలజా వివరించారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ నిర్మాణ ప్రతిపాదనను రద్దు చేయండి

### -మునిసిపల్ చైర్మన్ ఆర్ సుహాసిని, ప్రజాసంఘాల జేపీసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 1 :** హుజురాబాద్ ప్రాంతంలో ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా జనావాసాల మధ్య నెలకొల్పే డంపింగ్ యార్డ్ ప్రాజెక్టు ను వెంటనే రద్దు చేయాలని హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ రెంటాల సుహాసిని, రైతు ప్రజాసంఘాల జేపీసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు డిమాండ్ చేశారు. గత పది రోజులుగా హుజురాబాద్ ప్రాంతంలో డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా అఖిలపక్ష ప్రజా సంఘాల జేపీసీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షల కు



మద్దతుగా బుధవారం వేలాది మంది ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో అంబేద్కర్ కూడలి చౌరస్తాలో చుట్టూ అర కిలో మీటరు తో పాఠశాలల యాజమాన్యాల వారిచే మానవ హారం నిర్వహించారు . ఎలాంటి ప్రజాబిప్రాయ సేకరణ చేయకుండా జనావాసాల మధ్య ప్రాణ కోటికి, అన్నదాతల వ్యవసాయ రంగానికి జల వాయు కాలుష్యముతో నష్టం చేకూర్చే డంపింగ్ యార్డు ప్రాజెక్టు వెంటనే రద్దు చేయాలని పలువురు విద్యార్థినీ విద్యార్థులు డిమాండ్ చేస్తూ నినదించారు. రెండు గంటల సేపు వాహనాలు బారులు దీరి వాహనాల్లో వచ్చిన వారు సైతం ఈ ఆందోళనలకు మద్దతుగా సంఘీభావం తెలిపారు. మొత్తం మున్సిపల్ కౌన్సిలర్లు, సింగాపూర్, మాందాటిపల్లి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, సింగిల్ మాజీ విండో చైర్మన్లు బుధవారం సింగిల్ విండో మాజీ చైర్మన్ కౌరు కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో దీక్షా శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రొంటాల సుహాసిని మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ ను రద్దు చేసే వరకు అధికార పార్టీ కే చెందిన తాము సైతం ఉద్యమంలో పాల్గొంటున్నామని సిర్సపల్లి సరిహద్దు వద్ద జనావాసాల మధ్య నెలకొల్పే డంపింగ్ యార్డ్ ప్రాజెక్టును రద్దు చేయాలని కోరుతూ తన అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించిందని తెలిపారు. రైతు ప్రజాసంఘాల జేపీసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు మాట్లాడుతూ ప్రజాభిప్రాయాన్ని మన్నించి తక్షణమే డంపింగ్ యార్డు ప్రాజెక్టును విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# వర్షకొండలో బీఫ్ విక్రయదారుపైన దాడి

**-స్థంభంకు కట్టేసి విక్రయదారులను కొట్టిన యువకులు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్ (01) :** గ్రామంలో బీఫ్ అమ్మకానికి తీసుకొచ్చారని ఆగ్రహంతో ముస్లిం సామాజిక వర్గానికి చెందిన తండ్రి,కొడుకులపై కొందరు యువకులు దాడి చేసి పోల్‌కు కట్టేసి మరివిచక్షణ రహితంగా పిడిగుద్దులతో దారుణంగా కొట్టడంతో తండ్రికి కాలు, కొడుకుకు చెయ్యి ఫ్యాక్చర్ అయ్యిన సంఘటన జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మం దలం వర్షకొండ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రానికి చెందిన మొహమ్మద్ ఇక్బాల్ ఖురేషి (60) గత కొన్నేళ్లుగా పలు గ్రామాల్లో బీఫ్ అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. వర్షకొండ గ్రామంలో ఆర్డర్‌పై వారానికి ఒకరోజు బీఫ్ తీసుకొచ్చి అమ్ముకుంటారు. ఈనేపథ్యంలో బుధవారం ఉదయం తన కొడుకు మొహమ్మద్ అనాస్ ఖురేషి (16)తో కలిసి బైకుపై వర్షకొండ వెళ్లారు.గ్రామ శివారు గాంధీవిగ్రహం వద్దకు చేరు కోగానే అక్కడే ఉన్న హనుమాన్ మాల వేసుకున్న కొందరి గుంపు వీరు ప్రయాణిస్తున్న బైకును అడ్డుకొని కారణం లేకుండా ఇద్దరినీ బూతులు తిడుతూ దాడిచేయడం ప్రారంభించారు. ఇద్దరి బట్టలు విప్పి కొట్టుకుంటూ బస్టాండ్ వద్దకు తీసుకెళ్లి అక్కడే ఉన్న పోల్‌కు కట్టేసి దారుణంగా పిడి గుద్దులు కొట్టారు.దీంతో తండ్రి కొడుకులైన ఇక్బాల్ ఖురేషి,అనాస్ ఖురేషిలకు తీవ్ర గాయాలయ్యాయి. అక్కడే ఉన్న గ్రామస్థులు కొందరు దాడిని అడ్డుకున్నా దుండగులు పట్టించు కోకుండా దారుణంగా హింసించారు. తేరుకున్న అక్కడే ఉన్న కొందరు 100 డయల్ చేయడంతో పోలీసులు సంఘటన ప్రాంతానికి చేరుకొని బాధితులను చికిత్సా నిమిత్తం మెట్ పల్లి హాస్పిటల్ కు తరలించారు. తీవ్ర గాయాలతో ఉన్న ఇరువురిని పరీక్షించిన డాక్టర్లు ట్రీట్మెంట్ చేశారు. ఇక్బాల్ ఖురేషి కు కాలు ఫ్యాక్చర్ కాగా అనాస్ ఖురేషి కి చెయ్యి ఫ్యాక్చర్ అయ్యింది. దీంతో పట్టణంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్ లో ట్రీట్మెంట్ అందిస్తున్నారు. బాధితుల.ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ అనిల్ తెలిపారు.

**నలుగురిపై కేసు నమోదు**

వర్షకొండ గ్రామంలో బీఫ్ అమ్మకానికి వెళ్లిన ఇద్దరు ముస్లింలపై విచక్షణారహితంగా కొట్టిన కేసులో గ్రామానికి చెందిన బైండ్ల శ్రీకాంత్, గంగానోళ మనీష్,దూది హర్ష,పథకాల తరుణ్ లతో పాటు మరికొంత మందిపై ఇబ్రహింపట్నం పోలీసులు కేసు నమోదు చేశారు.ఇరువర్గాల మధ్య, మత ఘర్షణలు జరిగేలా వ్యవహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. పరిస్థితి ప్రస్తుతం అదుపులో ఉన్నప్పటికీ గ్రామంలో ఉద్రిక్త వాతావరణం కొనసాగుతోంది.

# అయ్యప్ప ఆలయంలో ఉత్తర నక్షత్ర వేడుకలు

**-అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు**
**-ఆలయంలో ప్రదక్షిణలు చేసిన భక్తులు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (01) :** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం అయ్యప్పస్వామి జన్మనక్షత్రం ఉత్తర నక్షత్రం సందర్భంగా స్వామి వారి అలయంలో ఉదయం నుండి భక్తులు 18,51,108 వారి నచ్చినట్లు ప్రదక్షిణలు చేశారు. అనంతరం అర్చకులు అశోక్ శర్మ,శుక్ల సాగర్ శర్మల అధ్వర్యం లో అయ్యప్ప స్వామికీ ప్రత్యేక పుజలు నిర్వహించారు. అనతరం అలయకమిటీ అధ్వర్యం లో అయ్యప్ప స్వామి వారికి పంచామృత అభిషేకం,చకరభిషేకం నిర్వహించి ,అష్టోతర,నిత్యహారతులు,కర్పూర హారతులు ఇచ్చి భక్తులకు తీర్ధ ప్రసాధ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దోమ్మటీ ప్రవీణ్, ఉపాధ్యక్షులు అంకతి భరత్ కుమార్,కోశాధికారి బండారి మారుతి, కార్యదర్శి చిలమంతుల శివ, అయ్యప్ప స్వామి దీక్ష పరులు,భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ సహజమే

**-ఎక్కల్ దేవి భాస్కర్ పదవీ విరమణోత్సవంలో వక్తలు**



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఏప్రిల్ 01 :** ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ అనేది సహజమని అయితే విధి నిర్వహణలో చేసిన విశిష్ట సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని పలువురు వక్తలు పేర్కొన్నారు కథలాపూర్ మండలం తక్కళ్ళపల్లి ప్రభుత్వ పాఠశాలలో అటెండర్‌గా విధులు నిర్వర్తించిన ఎక్కల్ దేవి భాస్కర్ పదవీ విరమణ పొందిన సందర్భంగా బుధవారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పదవీ విరమణ అనంతరం శేష జీవితం సుఖశాంతులతో కుటుంబ సభ్యులతో గడపాలని ఆకాంక్షించారు ఆయన వంటి నిస్వార్థ సేవకుడు పదవీ విరమణ పొందడం శాఖకు తీరని లోటని అభివర్ణించారు.1986లో తక్కళ్ళపల్లి ప్రాథమిక పాఠశాలలో పార్ట్‌టైమ్ స్వీపర్‌గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన భాస్కర్ తక్కువ వేతనంతోనే నాలుగు దశాబ్దాల పాటు అంకితభావంతో సేవలందించారు కోరుట్ల నుంచి తక్కళ్ళపల్లి వరకు రోజూ సుమారు 25 కిలోమీటర్లు సైకిల్‌పై ప్రయాణిస్తూ ఎండ వానలను లెక్క చేయకుండా విధులు నిర్వహించారు. అతను కేవలం స్వీపర్‌గా మాత్రమే కాకుండా పిల్లలకు అక్షర జ్ఞానం నేర్పుతూ ఉపాధ్యాయుడిలా మారి గ్రామ ప్రజల మన్ననలు పొందారు గ్రామంలో చిన్న పెద్ద తేడా లేకుండా అందరితో ఆప్యాయంగా మెలిగి ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు.నాలుగు దశాబ్దాల సేవ అనంతరం కేవలం రూ.4,000 వేతనంతో పదవీ విరమణ పొందిన ఆయన సేవాభావం అందరినీ కదిలించింది భాస్కర్ ఇకపై గ్రామానికి రారని తెలుసుకుని గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరై ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఎక్కల్ దేవి భాస్కర్ మాట్లాడుతూ తనకు తోడుగా నిలిచిన పాఠశాల సిబ్బంది గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామ సర్పంచ్ రాజగంగారం గ్రామ ప్రజలు ఆయన కుమారుడు విద్యుత్ సబ్ ఇంజనీర్ హరిప్రసాద్ కుమార్తెలు వాసవి అనూష తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (01) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన 30 మంది లబ్ధిదారులకు రుపాయలు 9,11,500 విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దూరదృష్టి వల్లే సీఎంఆర్ఎఫ్ వంటి పథకాలు బలంగా అమలయ్యాయని పేర్కొన్నారు.కేసీఆర్ చేసిన అభివృద్ధిని వివరించారు అన్ని రంగాల వారిని అదుకున్నాడని కొనియాడారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని, భవిష్యత్తులో కూడా ఇదే సంకల్పంతో ముందుకు సాగుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.పది సంవత్సరాల బిఆర్ ఎస్ చెసిన అభివృద్ధిని వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు , లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి పట్టణంలో కుట్టు మిషన్లు మంజూరు చేయాలని వినతి



**చురకలు ప్రతినిధి కోరుట్ల,ఏప్రిల్ 01 :** మెట్‌పల్లి పట్టణంలోని మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు మంజూరు చేయాలని కోరుతూ కాంగ్రెస్ నాయకుడు అబ్దుల్ జాకీర్ వినతి పత్రాన్ని సమర్పించారు.కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావును కలిసి మెట్ పల్లి పట్టణ 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అబ్దుల్ జాకీర్ ఈ వినతిని అందజేశారు.గత సంవత్సరం మైనారిటీ మహిళలు కుట్టు మిషన్ల కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు వారికి మంజూరు కాలేదని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై ఇప్పటికే 19-11-2025న రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కోద్వాల్‌కు కూడా వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు.కావున మెట్ పల్లి పట్టణంలోని అర్హులైన మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు మంజూరు చేసి, తుది జాబితా విడుదల చేయాలని ఆయన కోరారు.

# మున్సిపల్ కార్మికులకు హెల్త్ క్యాంప్ నిర్వహణ



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఏప్రిల్ 01 :** కోరుట్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు హెల్త్ క్యాంప్ నిర్వహించారు ఈ సందర్భంగా కార్మికులకు రక్తపోటు బీపీ షుగర్ పరీక్షలతో పాటు టిబి నిర్ధారణ కోసం ఊపిరితిత్తుల ఎక్స్-రే పరీక్ష లు నిర్వహించారు అవసరమైన వారికి మందులు కూడా పంపిణీ చేశారు ఈ వైద్య శిబిరాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్ పర్యవేక్షించి క్యాంప్ నిర్వహణపై సిబ్బందికి పలుసూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో ఎం హెచ్పీ డాక్టర్ రమ్య సూపరింటెండెంట్ శ్రీను పిపిఎం హరీష్ ఎస్టిఎస్ ఇమ్రాన్ ఏఎన్ఎం విజయలక్ష్మి ఆశావర్కర్లు అన్నపూర్ణ,కావేరి తదితరులు పాల్గొన్నారు.

### గల్ఫ్ నుంచి అపస్మారక స్థితిలో...

# మాతృభూమికి వచ్చి కన్నుమూసిన కార్మికుడు

**-రూ.5 లక్షల గల్ఫ్ ఎక్స్ గ్రేషియా ఆర్థిక సహాయానికి మరణ స్థలం... గల్ఫ్ దేశం అయి ఉండాలనే నిబంధన అడ్డు**

**-సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించే విషయాన్ని పరిశీలిస్తామని ఐఏఎస్ అధికారిణి దివ్యా దేవరాజన్ హామీ**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 1 :** దుబాయి నుంచి కోమాలో తెలంగాణకు తరలింపబడి,చికిత్స పొందుతూ పదిరోజులు మృత్యువుతో పోరాడి మాతృభూమిపై తుదిశ్వాస విడిచిన ఆరెల్లి గంగారాజం అనే గల్ఫ్ కార్మికుడి విషాద గాథ ఇది.ప్రభుత్వం జి.ఓ. నెం.216 ప్రకారం గల్ఫ్ దేశాల్లో మరణించిన వలస కార్మికుల కుటుంబాలకు రూ.5లక్షల ఎక్స్ గ్రేషియా అందజేస్తోంది.అయితే ఈ కేసులో మరణం భారత్‌లో చోటుచేసుకోవడంతో, మరణ స్థలం గల్ఫ్ దేశం అయి ఉండాలనే సాంకేతిక నిబంధన కారణంగా ఆర్థిక సహాయం పొందడంలో ఆటంకం ఏర్పడుతోంది. జగిత్యాల రూరల్ మండలం, పొలాస గ్రామానికి చెందిన ఆరెల్లి గంగారాజం (61) కిడ్నీ సంబంధిత వ్యాధితో తీవ్ర అనారోగ్యానికి గురై, 2025 నవంబర్ 12న దుబాయిలోని ఆస్టర్ హాస్పిటల్‌లో కోమా స్థితిలో చేర్చబడ్డారు.మెరుగైన చికిత్స కోసం డిసెంబర్ 14న హైదరాబాద్‌కు తరలించి, నిమ్స్‌లో చేర్చారు. అనంతరం రీహాబిలిటేషన్ సెంటర్‌లో చికిత్స పొందుతూ, చివరకు జగిత్యాల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డిసెంబర్ 24న మరణించారు. మానవతా దృక్పథంతో ప్రత్యేక కేసుగా పరిగణించి రూ.5 లక్షల గల్ఫ్ ఎక్స్ గ్రేషియా మంజూరు చేయాలని మృతుడి భార్య రాజవ్వ, కుమారుడు జలంధర్ మంగళవారం హైదరాబాద్ బేగంపేటలోని ప్రజాభవన్‌లో నిర్వహించిన సీఎం ప్రవాసీ ప్రజావాణి కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేరిట వినతిపత్రం సమర్పించారు. జగిత్యాల ఎమ్మెల్యే డా. మాకునూరి సంజయ్ కుమార్‌కు దరఖాస్తు ప్రతిని పంపించారు.ఎన్నారై అడ్వైజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి సహకారంతో,వారు ప్రజావాణి ఇంచార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా. జి.చిన్నారెడ్డి,ప్రజావాణి నోడల్ ఆఫీసర్,సీనియర్ ఐఏఎస్ అధికారిణి దివ్యా దేవరాజన్‌లను కలిసి తమ సమస్యను వివరించారు.వారు ఈ అంశంపై సానుకూలంగా స్పందించారు. ప్రత్యేక కేసుగా పరిగణించి గల్ఫ్ ఎక్స్ గ్రేషియా మంజూరును పరిశీలించాలని ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ వి. శేషాద్రి ని ఆదేశిస్తూ డా.జి.చిన్నారెడ్డి దరఖాస్తుపై ఎండార్స్ చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా ఆర్థిక సహాయం అందించే అవకాశాన్ని పరిశీలిస్తామని ఐఏఎస్ అధికారిణి దివ్యా దేవరాజన్ తెలిపారు.ఈ మేరకు ప్రభుత్వానికి డి.ఓ.లేఖ రాస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని, ప్రవాసీ ప్రజావాణి హెల్ప్ డెస్క్ ను సందర్శించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్,మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణలకు వారు విజ్ఞప్తి చేశారు.గల్ఫ్ కార్మికులు, వారి కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వైజరీ కమిటీ ఛైర్మన్, అంబాసిడర్ డా. బి.ఎం. వినోద్ కుమార్, వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి,సీఎం ప్రవాసీ ప్రజావాణి కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి, హెల్ప్ డెస్క్ వాలంటీర్లు మహ్మద్ బషీర్ అహ్మద్, భార్గవి నద్దునూరి తదితరులు పాల్గొన్నారు.

# ట్రస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**-నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు**



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఏప్రిల్ 01 :** నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు కోరారు బుధవారం మెట్పల్లి పట్టణంలోని శ్రీ దుర్గా మెస్ వద్ద కొండగట్టు పాదయాత్రకు వెళుతున్న హనుమాన్ దీక్ష భక్తులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ రఘు స్వయంగా భక్తులకు అల్పాహారం పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గత పాతిక సంవత్సరాలుగా ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ట్రస్ట్ ద్వారా అనేకమంది పేద ప్రజలకు సహాయం అందిస్తున్నామని వివరించారు.ప్రజలు ఈ సేవలను మరింతగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో నాయకులు చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ బొడ్ల ఆనంద్, మర్రి నర్సయ్య కొయ్యల లక్ష్మణ్ ధర్మేందర్ దోమకొండ రమేష్ గన్నారపు వేణు ఆంజనేయ స్వామి దీక్ష భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో కట్టుదిట్టమైన భద్రత

**-బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ తో విస్తృత తనిఖీలు**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 1 :** హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కొండగట్టు హనుమాన్ ఆలయంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఈ నేపథ్యంలో బుధవారం ఆలయ పరిసర ప్రాంతాల్లో బాంబ్ స్క్వాడ్ మరియు డాగ్ స్క్వాడ్ బృందాల ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతాలు, ప్రధాన ప్రవేశ ద్వారాలు, మరియు భక్తులు ఎక్కువగా రాకపోకలు చేసే ప్రదేశాల్లో సోదాలు నిర్వహించి అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులపై ప్రత్యేక నిఘా పెట్టారు. భక్తులు ప్రశాంతంగా స్వామి వారి దర్శనం చేసుకునేలా అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకున్నారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించిన వెంటనే సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## జిపిల పెండింగ్ విద్యుత్ బిల్లులు చెల్లించాలి

**-అదనపు కలెక్టర్ను కోరిన ఎస్ఈ సుదర్శనం**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,ఏప్రిల్ 1 :** జగిత్యాల జిల్లాలోని గ్రామ పంచాయితీలకు సంబంధించిన గత కొద్ది కాలంగా పెండింగ్ ఉన్న విద్యుత్ బకాయిలను చెల్లించాలని కోరుతూ బుధవారం జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రాజా గౌడ్ ను ఎస్ఈ సుదర్శనం విద్యుత్ బకాయిల జాబితాను అందించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ జగిత్యాల డివిజనల్ ఇంజనీర్ గంగారం, ఎస్ ఏ ఓ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళన కరపత్రం ఆవిష్కరణ



**చురకలు విలేకరి,జగిత్యాల,ఏప్రిల్ 1 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని కోదండ రామాలయంలో జరిగే హిందూ సమ్మేళనం కరపత్రాన్ని తీగుళ్ల విశ్వనాథ శర్మ బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16న రామాలయ ఆవరణలోని వాకింగ్ లో గ్రౌండ్ హిందూ సమ్మేళనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,గోమాత పూజా కార్యక్రమం, సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం,అనంతరం సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**చురకలు విలేకరి,జగిత్యాల, ఏప్రిల్ 1 :** రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన సందర్భంగా ఆయనను జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో బుధవారం జగిత్యాల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మీర్ ఖాజీం అలీ, సయ్యద్ అజ్జర్ హుస్సేన్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరికి వారు పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు సన్మానం



**చురకలు విలేకరి,జగిత్యాల,ఏప్రిల్ 1 :** జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఇటీవలే నియమితులైన సంగనబట్ల దినేష్ ను బుధవారం జిల్లా పిఆర్టియూ టిఎస్ అధ్యక్షుడు బోయిని పెల్లి ఆనంద్ రావు, ప్రధాన కార్యదర్శి యాళ్ల అమర్నాథ్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వుటూరి మ హేష్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నవేణి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళనలతో.. దద్దరిల్లుతున్న హుజురాబాద్

**-డంపింగ్ యార్డ్ వద్దంటూ.. ఆందోళనలు తీవ్రం**
**-హుజురాబాద్‌ను దిగ్బంధించిన విద్యార్థులు**



**చురకలు ప్రతినిధి,హుజురాబాద్, ఏప్రిల్ 1 :** హుజురాబాద్ పట్టణం ఆందోళనలతో దద్దరిల్లుతోంది. ప్రభుత్వం ప్రతిపాదించిన డంపింగ్ యార్డును వెంటనే రద్దు చేయాలంటూ.. నిరసనలు ఉవ్వెత్తున సాగుతున్నాయి. జె ఏ సి ఆధ్వర్యంలో పది రోజులుగా ఆందోళనలు జరుగుతున్నాయి. పెద్ద ఎత్తున ప్రజా సంఘాలు, సామాజిక సంఘాలు,స్వచ్ఛంద సంస్థలు నిరసనలో పాల్గొంటున్నాయి. సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున డంపింగ్ యార్డ్ వద్దంటూ పోస్టులు పెడుతున్నారు.బుధవారం స్థానిక ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు ఉద్యమ 8 గంటలకే అంబేద్కర్ కూడలి వద్దకు చేరుకొని డంపింగ్ యార్డ్ వద్దంటూ..పెద్ద ఎత్తున ధర్నా..రాస్తారోకో నిర్వహించాయి. విద్యార్థులు మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు.దీంతో సుమారు గంటకుపైగా ట్రాఫిక్ స్థంభించి పోయింది.మున్సిపల్ చైర్మన్ ఆర్ సుహాసిని,కౌన్సిలర్లు బుధవారం దీక్ష శిబిరంలో పాల్గొన్నారు.

## అడ్వకేట్లకు సంరక్షణ చట్టంపై
# అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల హర్షం

**-తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అడ్వకేట్లకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయాలి**
**-ఏజిపి పసుల కృష్ణ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 01 :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అడ్వకేట్లకు సంరక్షణ చట్టంపై అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల ఏజీపీ పసుల కృష్ణ మండల ఎల్లారెడ్డిపేట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దుమ్మాడి నరసయ్య హర్షం వ్యక్తం చేశారు.ఏజీపీ పసుల కృష్ణ ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని తన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏజిపి పసుల కృష్ణ మాట్లాడుతూ సంరక్షణ చట్టంతో పాటు అడ్వకేట్లకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఏజిపి పసులకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా ఏజీపీ పసుల కృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు వారి మెనీ పేస్టోలో అడ్వకేట్ సంరక్షణ చట్టం తీసుకు రావాలని పేర్కొందని మంథనిలో 2021లో అడ్వకేట్ వామనరావు దంపతుల మర్డర్ కేసుకు సంబంధిం చిన అనేక నివేదికలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వా నికి ఇవ్వడం జరిగిందని అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ మెనీ పేస్టోలో పెట్టిన ప్రకారంగా అసెంబ్లీలో తీర్మానం చేసి అడ్వకేట్లకు రక్షణతో పాటుగా అనేక సంక్షేమ పథకాల అమలు అంశాలను కులంకషంగా చర్చించి రక్షనే ప్రధాన ధ్యేయంగా చట్టాన్ని చేయడం జరిగిందన్నారు తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలక మండలికి కాంగ్రెస్ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ దేశంలో కూడా అడ్వకేట్ల సంరక్షణ చట్టం తీసుకువచ్చి కక్షి దారులకు న్యాయం చేసే క్రమంలో అడ్వకేట్లు వారి యొక్క వ్యక్తిగత విషయాలను పక్కనపెట్టి న్యాయం చేయాలనే ఉద్దేశంలో హత్యలు జరుగుతున్నా యన్నారు.అందుకే వారికి రక్షణ కల్పించాలనే ప్రధాన ఉద్దేశంతో ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేసి బిల్లును పాస్ చేసినందుకుగాను పార్టీ నాయకత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఎల్లారెడ్డి పేట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశం లోపల అడ్వకేట్లకు రక్షణతో పాటు వారి సంక్షేమ ఫలాలు అందాలనే ఉద్దేశంతో సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకమైన సంరక్షణ సంక్షేమ కార్యక్రమాల బిల్లును ప్రవేశపెట్టి పాస్ కూడా చేయడం జరిగిందన్నారు. సమాజంలో సంఘ విద్రోక శక్తులు ఇతర వ్యక్తుల హత్యలు పెరిగిపోతున్నందున న్యాయం జరిగే విషయంలో న్యాయవాది పక్షాన నిలబడి అక్కడ హత్యలకు గురి అవుతున్నారు. సాక్షి దారులు కక్షగట్టి హత్యలు చేస్తున్నారని ఢిల్లీలో బొంబాయిలో మంథనిలో అడ్వకేట్ వామన్ రావు దంపతుల హత్యలు చూశామన్నారు. సమాజం లోపల కక్షి దారుకు న్యాయం చేసే లోపట కక్షగట్టి అడ్వకేటులపై హత్యలు రోజురోజుకు పెరిగిపోతు న్నందున ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టి పాస్ చేసినందున తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి అడ్వకేట్‌ల పక్షాన ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఏఎంసీ డైరెక్టర్ వై చైర్మన్ గుండాడి రాంరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ గౌస్ భాయి ఎంఎస్‌పి అధ్యక్షులు ఖానాపురం లక్ష్మణ్ మాదిగ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి బండారి బాలెడ్డి చెన్నిబాబు గుర్రాల రాజిరెడ్డి గుడ్ల శ్రీనివాస్ అఫ్జల్ మైబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్లో డంపింగ్ యార్డ్ ఆందోళనకు..
# మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు మద్దతు



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, ఏప్రిల్ 1 :** హుజురాబాద్ మండలం సిర్సపల్లి శివారులో ప్రభుత్వం ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. జె ఏ సి ఆధ్వర్యంలో పదిరోజులుగా జరుగుతున్న ఆందోళనలు, దీక్షలకు మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ సంఘీభావం ప్రకటించారు. బుధవారం అయన స్థానిక జె ఏ సి నేతలతో మాట్లాడారు. డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని విరమించుకుంటున్నట్లుగా ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని అయన డిమాండ్ చేసారు. డంపింగ్ యార్డ్ నిర్మాణం జరిగితే..వాతావరణ కాలుష్యం ఈ ప్రాంతంలో పెరిగే అవకాశం ఉందని, ఇతర మున్సిపాలిటీల నుండి ఇక్కడికి చెత్తను తరలిస్తారని తద్వారా మానవాళికి, పశు పక్ష్యాదులకు, పర్యావరణానికి ముప్పు పొంచి ఉందని అయన ఆందోళన వ్యక్తం చేసారు. ఒకసారి డంపింగ్ యార్డ్ అండ్ ఎనర్జీ ప్లాంట్ నిర్మాణం జరిగితే.. దానినుండి వెలువడే కాలుష్యం ఆపడం కష్టమని అన్నారు. ప్రతిరోజూ ఇతర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో వాహనాలు చెత్తను ఇక్కడకు తీసుకువస్తామని, తద్వారా దుమ్ము, ధూళి అధికమవుతుందని, రైతుల భూముల ధరలు పడిపోతాయని, పిల్లలకు, మహిళలకు, శిశువులకు, వృద్ధులకు ప్రాణహాని ఉంటుందని అయన అన్నారు. డంపింగ్ యార్డ్ నిర్మాణానికి వ్యతిరేకంగా సబ్బండ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నారని, ఇది హుజురాబాద్ భవిష్యత్తుకు, అభివృద్ధికి, ప్రజల జీవనానికి ముడిపడివున్న సమస్య అని, ప్రజల ఆకాంక్షలను గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తాను కూడా జె ఏ సి ఆధ్వర్యంలో జరుగుతున్న దీక్షల్లో భాగంగా ఒకరోజు దీక్షలో త్వరలోనే పాల్గొంటానని అయన వివరించారు.

## డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓగా డా.శ్రవణ్



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్,ఏప్రిల్ 1 :** హుజురాబాద్ ఇంచార్జి డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ గా డా.గడ్డం శ్రవణ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.డా.శ్రవణ్ గతంలో పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెడికల్ అధికారిగా పనిచేసారు.అయన స్వగ్రామం శంకరపట్నం మండలం ఆముదాల పల్లి.అయన తండ్రి జమదగ్ని గతంలో మండల విద్యాధికారిగా పనిచేసారు.కాగా డా. శ్రవణ్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మాట్లాడుతూ..హుజురాబాద్ డివిజన్ పరిధిలో గ్రామీణ ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్ల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.తనకు ప్రజలు,వైద్య అధికారులు,సిబ్బంది సహకరించాలని, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. స్థానిక ప్రయివేటు ఆసుపత్రుల నిర్వాహకులు పాపిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, కుమారస్వామి తదితరులు డా. శ్రవణ్ ను సన్మానించారు.

## ముదిరాజ్ కులస్థుల ఆత్మీయ సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 1 :** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా సింహం గుర్తు మీద పోటీ చేసి అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బి ఆర్ ఎస్ అభ్యర్థుల మీద ఒంటరి పోరాటం చేసి పెద్దపల్లి జిల్లా లోనే రికార్డ్ స్థాయిలో అత్యంత భారీ మెజారిటీ గెలుపొందిన పోతరవేని శ్రీలతక్రాంతిని బుధవారం బోయిన్ పేట్‌కు చెందిన ముదిరాజ్ కుల పెద్దమనిషుల సమక్షంలో శావువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం పోతరవేని శ్రీలతక్రాంతి మాట్లాడుతూ బోయిన్ పేట్ అభివృద్ధి కి నిరంతరం కృషిచేస్తామని ఇంతటి ఘన విజయాన్ని అందించిన బోయిన్ పేట్ 6వార్డ్ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో బోయిన్ పేట్ ముదిరాజ్ కుల పెద్దమనుషులు మహిళలు ముదిరాజ్ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హనుమాన్ మందిరంలో ఘనంగా పదవ వార్షికోత్సవ వేడుకలు

**-కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 01 :** వీర్నపల్లి మండలం అడవిపదిర గ్రామంలోని శ్రీ మనోకామేశ్వర హనుమాన్ మందిరంలో పదవ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఉదయం 9:30 గంటలకు కుంకుమ పూజ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.మంగళ హారతులతో మహిళలు ప్రత్యేక పూజలు చేసి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించు కున్నారు శ్రీ శివపార్వతుల కళ్యాణాన్ని శ్రీశ్రీశ్రీ బ్రహ్మన్నగారి అరుణ్‌కుమార్ శర్మ పంతులు కన్నుల పండగగా నిర్వహించారు.అనంతరం 12:30 గంటలకు యజ్ఞము మధ్యాహ్నం ఓంటి గంటలకు వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న భక్తకోటికి తీర్థ ప్రసాదాల వితరణ అన్నదాన కార్యక్రమం జరిగింది.సాయంత్రం 6గంటలకు గ్రామంలోని ప్రధాన వీధుల్లో శ్రీ శివపార్వతుల ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకూడదు

**-లైన్స్, ట్రాన్స్ఫార్మర్లు మెయింటెనెన్స్ చేయాలి**
**-కావాల్సిన మెటీరియల్ అందుబాటులో ఉంచాం**
**-టిజిఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 01 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని విద్యుత్ వినియోగదారులకు అందిస్తున్న విద్యుత్ సేవలపై టిజిఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి బుధ వారం విద్యుత్ సహకార సంస్థ-(జఙూూ) కార్యాలయంలో అధికారుల తో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు .ఈ సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ వేసవి కార్యాచరణలో భాగంగా విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ఏప్రిల్,మే నెలలకు పూర్తిగా సమాయత్తం కావాలని ఆదేశించారు . ఓవర్ లోడ్ ఉన్న 11 కెవి ఫీడర్లు మరియు ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం పెంచాలని,ఒకే బ్రేకర్ పై ఉన్న రెండు ఫీడర్లను అదనపు బ్రేకర్లు ఏర్పాటు చేసి విద్యుత్ అంతరాలు తగ్గించాలని అన్నారు.విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా లైన్స్, ట్రాన్స్ఫార్మర్లు మెయింటెనెన్స్ చేయాలని, కావాల్సిన మెటీరియల్ అందుబాటులో ఉంచామని తెలిపారు.వ్యవసాయ సర్వీసుల మంజూరు వేగవంతం చేయాలని పేర్కొన్నారు.ఇప్పటివరకు 2491 సర్వీసులు పెండింగ్ ఉన్నయాని వీటిని రాబోయే మూడు నెలల్లో నెల వారీగా టార్గెట్ అనుగుణంగా యుద్ధప్రాతిపదికన మంజూరు చేయాలని అన్నారు.తెలంగాణ మొత్తం అమలవుతున్న యూనిఫామ్ సర్వీస్ లైన్ చార్జెస్ ఎల్టిలో 1 కిలో మీటరులోపు గల వ్యవసాయ వినియోగదారులకు, గృహ వినియోగదారులకు, పరిశ్రమల వినియోగదారులకు మేలు చేకూరే విధంగా తీసుకువచ్చిన TGERC రెగ్యులేషన్ సెస్ పరిధిలో కూడా అమలు చేయాలని సీఎండీ ప్రకటించారు.ఈ యూనిఫామ్ సర్వీస్ లైన్ ఛార్జీలు వలన రైతులకు మరింత మేలు జరుగుతుందని వివరించారు . వ్యవసాయ వినియోగదారులకు ఈ విధానం మరింత ప్రయోజనకరంగా ఉండి,1కిలోవాట్‌కు కేవలం 1000 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.ఈ కొత్త విధానం ద్వారా విద్యుత్ కనెక్షన్ పొందడం మరింత సులభం,వేగవంతం మరియు పారదర్శకంగా మారిందని తెలిపారు. విద్యుత్ భద్రతకు పెద్దపీట వేస్తూ వారి భద్రతకు భరోసా కల్పించే ఎన్పీడీసీఎల్ లో అమలవుతున్న కోటి రూపాయల ప్రమాదబీమా సెస్ ఉద్యోగులకు కూడా కల్పిస్తామని చెప్పారు.ఆధునిక సాంకేతికతతో విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి ఎంతగానో దోహదపడుతున్న రియల్ టైం ఫీడర్ మేనేజ్మెంట్ సిస్టం,ఫాల్ట్ ప్యాసేజీ ఇండికేటర్లను అమలు చేయాలని ఆదేశించారు.అలాగే కొత్తగా 24/7 మానిటర్ చేసేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని చెప్పారు.ఈ కంట్రోల్ రూమ్ ద్వారా గంట గంటకు విద్యుత్ సరఫరా తీరుతెన్నులను తెలుసు కోవచ్చని అన్నారు. వినియోగదారులకు మరింత చేరువై వారికి అన్ని కొత్త సర్వీసుల మంజూరు మీ సేవ కేంద్రాలు,గ్రామాల కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా అమలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.విద్యుత్ పనులు చాల వరకు పెండింగ్‌లో ఉండడం వలన వేగవంతం అవ్వడానికి కావాల్సిన గుత్తేదారులు మండలాల వారిగా ఏర్పాటు చేస్తామనీ తెలిపారు.వినియోగ దారులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించ డానికి ప్రతి ఒక్కరు కృషి చేసి , వారి ఆదరణ చూరగొనాలని సూచించారు.

### ప్రజలకు పోలీస్ సేవలు చేరువయ్యేలా

# విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థ పక్కాగా అమలు చేయాలి

**-పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు నిరంతరం నిఘా ఉంచాలి**
**-గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం కృషి చేయాలి: జిల్లా ఎస్పీ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 01 :** బుధవారం ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, రికార్డులను సమగ్రంగా పరిశీలించారు .కేసుల దర్యాప్తులో ఎటువంటి అల సత్వం ప్రదర్శించకుండా, పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి, చట్టపరంగా నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని ఆదేశించారు .ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను పకడ్బందీగా అమలు చేయాలని, గ్రామాలను నిరంతరం సందర్శిస్తూ ప్రజలతో మమేకమై నేర నియంత్రణలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రజాఫిర్యాదులపై ఆలస్యం చేయకుండా బాధితులకు తక్షణ స్పందన ఇవ్వాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందిస్తూ సంఘటనా స్థలానికి త్వరితగతిన చేరుకోవాలని బ్లూ కోల్ట్, పెట్రోలింగ్ వాహన సిబ్బందిని ఆదేశించారు.పెట్రోలింగ్ సమయంలో రౌడీ షీటర్లపై నిఘా ఉంచాలని పేర్కొన్నారు.అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలి.పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ఎస్పీ గారు అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పదిర వద్ద గల ఇసుక రీచ్‌ను తనిఖీ చేసి,ఇసుక తవ్వకాల విధానం,రవాణా అనుమతులు,రికార్డుల నిర్వహణపై అరా తీశారు. అక్రమంగా ఇసుక రవాణా చేసినా, నిల్వలు ఉంచినా వారిపై కేసులు నమోదు చేసి, సంబంధిత వాహనాలను సీజ్ చేస్తామని ఎస్పీ హెచ్చరించారు.సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలి.నేరాల నియంత్రణకు, దొంగతనాల నివారణకు, ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలు ఎంతో అవసరమని ఎస్పీ గారు తెలిపారు.మండల పరిధిలోని గ్రామాల ప్రజలకు, వ్యాపారస్తులకు సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించి, విస్తృతంగా వాటి ఏర్పాటుకు కృషి చేయాలని ఆదేశించారు.ఎస్పీ వెంట ఎస్.ఐ రాహుల్ రెడ్డి ఉన్నారు.

# ఓ సి పి వన్ ఉద్యోగులకు మజ్జిగ పంపిణీ

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 1 :** సింగరేణి సంస్థ ఆర్ జి త్రీ పరిధిలోని ఓసీపీ-1 సైట్ ఆఫీస్ కార్యాలయము లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా వేసవికాల తాపాన్ని తగ్గించడానికి చేపట్టే చర్యలలో భాగంగా ఉద్యోగులందరికీ మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.



ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ ఓసీ-1 ప్రవీణ్ వి ఫాటింగ్ పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ, వేసవికాల రక్షణ చర్యలలో భాగం గా ఉద్యోగులందరికీ చల్లటి త్రాగు నీరు, ఎయిర్ కూలర్లు, అంబ్రెల్లా, తట్టీలు, రంజన్లు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ రోజు నుండి ఉద్యోగు లందరి ఆరోగ్యాలని దృష్టిలో ఉంచుకొని వేసవి కాలం ముగిసే వరకు అందరికీ మజ్జిగ పాకెట్స్,ఓఆర్ఎస్ పాకెట్స్ అందిస్తున్నా మని అన్నారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ రావులపాపయ్య,సేఫ్టీ ఆఫీసర్ అజయ్ కుమార్,బైరి రమేష్, బోను కూరు మోహన్,కిషన్,గుర్తింపు సంఘం ప్రతినిధి డి తిరుపతి రావు,ప్రాతినిధ్య సంఘం ప్రతినిధి గడ్డం తిరుపతి ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## వృద్ధులను వృద్ధాశ్రమంలో చేర్పించిన కరీంనగర్ పోలీసులు



**చురకలు క్రైమ్ ప్రతినిధి,కరీంనగర్, ఏప్రిల్ 1 :** కరీంనగర్ రూరల్, ఉమ్మడి జిల్లాకు చెందిన జగిత్యాల జిల్లా మెట్టుపల్లి మండలంలోని వెల్లుల్ల గ్రామానికి చెందిన శ్రీరామ్ అంజయ్య 75 సంవత్సరాలు మరియు పెద్దపల్లి జిల్లా కు చెందిన మంతిని నివాసుడైన బూర్గు రాజయ్య 80 సంవత్సరాలు మరియు కరీంనగర్ దేశరాజు పల్లి గ్రామస్తుడైన ఆవుదుర్తి సతీష్ 45 సంవత్సరాలు అనువారలు వారి గ్రామాల్లో అనాథలుగా ఉన్నారని తిండి లేక ఇబ్బంది పడుతూ ఆరోగ్యం క్షీణించినదని కరీంనగర్ రూరల్ పోలీసులకు సమాచారం ఇవ్వగా వారి ముగ్గురిని కరీంనగర్ కు రప్పించి వారిని ఆసుపత్రులలో చూపించి వారి బాగోగులు చూసుకోవడం కొరకు కరీంనగర్ రూరల్ పిఎస్ పరిధిలో ఉన్న విబి ఫౌండేషన్ ( వీరబ్రహ్మేంద్ర అనాథ వృద్ధుల ఆశ్రమం) నిర్వాహకులు వీరమాధవ్ గారికి వారి బాగోగులు చూసుకోవడానికి వారి ముగ్గురిని శాలువాలతో సత్కరించి వారికి తక్షణ మందులు మరియు పండ్లు ఇచ్చి పోలీసు వాహనంలో తీసుకొని పోయి చేర్పించనైనది ఎవరైనా అనాథలు ఉంటే కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్కు సంప్రదించగలరు వారిని పోలీస్ స్టేషన్ నుండి ఘనంగా సన్మానించి సిఐ నిరంజన్ రెడ్డి ఎస్సైలు నరేష్ లక్ష్మారెడ్డి మరియు పోలీస్ స్టేషన్ మొత్తం సిబ్బంది వారిని సాగనంపనైనది, ఇట్టి కార్యక్రమం లో కరీంనగర్ జిల్లా రెడ్ క్రాస్ సెక్రటరీ శ్రీ ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి పాల్గొని ఇలాంటి అనాథలను ప్రోత్సహించినందుకు గాను కరీంనగర్ రూరల్ పోలీసులను హర్షం వ్యక్తం చేసినారు మరియు ఇలాంటి కార్యక్రమాలు పోలీసులు చేపట్టినట్లయితే రెడ్ క్రాస్ సొసైటీ తరఫున సహకారం పాలుపంచుకుంటామని తెలిపినారు ఇట్టి కార్యక్రమాన్ని చూడడానికి రూరల్ పోలీస్ స్టేషన్ ప్రజలు తెలుసుకొని పోలీస్ స్టేషన్ ఆవరణలోకి వచ్చి పోలీసు వారిని అభినందించినారు ఇట్టి కరీంనగర్ రూరల్ పోలీసులు నిర్వహించిన కార్యక్రమాన్ని కొనసాగించినట్లయితే ప్రజల తరఫున పూర్తి మద్దతు తెలుపుతామని తెలియజేసినారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న జువ్వాడి నర్సింగ్‌రావు



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఏప్రిల్ 01 :** కోరుట్ల పట్టణంలోని 17వ వార్డు గంగంపేటలో బుధవారం మండ జ్యోతి ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటి యజమాని మండ జ్యోతికి శు భాకాంక్షలు తెలియజేశారు ఆయన మాట్లాడుతూ గత పదేళ్లలో తెరాస పాలనలో నాయకులు అవినీతికి పాల్పడి పెద్ద భవంతులు నిర్మించుకున్నారని కానీ పేద ప్రజల అభివృద్ధిపై దృష్టి సారించలేదని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి పేదవాడి స్వంత ఇంటి కలను నెరవేర్చే దిశగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు అలాగే రాష్ట్రంలోని మహిళలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు ఇంటి యజమాని మండ జ్యోతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో తమ స్వంత ఇంటి కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ్ రావు 17వ వార్డు కౌన్సిలర్ సోగ్రబి అక్బర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్ వైస్ చైర్మన్ షాహిద్ విజయ్ సమీద్ తబ్రేజ్ రమేష్ రాములు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలకు వెంటనే మరమ్మత్తులు చేయించాలి

**-జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 1 :** జగిత్యాల మున్సిపలకు సంబంధించిన వాహనాలకు వెంటనే మరమ్మత్తులు చేయించాలని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. బుధవారం జగిత్యాల పట్టణంలో విద్యానగర్ వాటర్ ట్యాంక్ వద్ద మున్సిపల్‌కు చెందిన జెసిబి, వాహనాల మరమ్మత్తుల పనులను మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రధానంగా జెసిబి అత్యవసరంగా రిపేర్ చేయించి వినియోగంలోకి తీసుకురావాలని, మరమ్మత్తులు చేయించవలసిన వాహనాలను వెనువెంటనే పూర్తి చేయించి ప్రజావసరాలకు వినియోగం లోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. డ్రైవర్లకు వాహనం లను సరైన పద్ధతిలో మెయింటెనెన్స్ చేయించ డానికి అవగాహన కల్పించాలని, నిర్వహణలోపం వల్ల మరమ్మత్తులకు గురికావడం జరగ కూడదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోరె జయ గంగమల్లు,జుంబర్తి గంగ లక్ష్మి రాజ్‌కుమార్,బదుగు పద్మ రాజేందర్, బొల్లారపు సప్న గిరిధర్,చీటీ లక్ష్మీనారా యణ,పిట్ట ధర్మరాజు,డి ఈ ఆనంద్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై ట్రాఫిక్ పోలీసుల కొరడా

**-70 వాహనాలు సీజ్**

**చురకలు క్రైమ్ ప్రతినిధి, కరీంనగర్, ఏప్రిల్ 01 :** నగరంలో నెంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాలపై కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు, బుధవారం నగరవ్యాప్తంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సంజీవ్ గారి పర్యవేక్షణలో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా సరైన నెంబర్ ప్లేట్లు లేని, నెంబర్లు సరిగ్గా కనిపించని మరియు నెంబర్ ప్లేట్లను ట్యాంపరింగ్ చేసిన 70ద్విచక్ర వాహనాలను పోలీసులు గుర్తించి సీజ్ చేశారు. పట్టుబడిన వాహనాలకు నిబంధనల ప్రకారం వెంటనే నెంబర్ ప్లేట్లను ఏర్పాటు చేయించి,సంబంధిత వాహన దారులపై భారీ జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ సంజీవ్ గారు మాట్లాడుతూ..“కొందరు ఉద్దేశపూర్వకంగానే నేరాలకు పాల్పడాల నే ఆలోచనతో లేదా చలానాల నుండి తప్పించుకోవడానికి నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడుపుతున్నారు. ఇది నిబంధనలకు విరుద్ధం. ప్రతి వాహనానికి స్పష్టంగా కనిపించే నెంబర్ ప్లేట్ ఉండటం తప్పనిసరి. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు కనిపిస్తే వాటిని సీజ్ చేయడంతో పాటు కఠిన చర్యలు




తీసుకుంటాం”అని హెచ్చరించారు. అంతేకాకుండా వాహనదారులు తమ వాహనాలకు రవాణా శాఖ నిబంధనల ప్రకారం నెంబర్‌ప్లేట్లను అమర్చు కోవాలి. నెంబర్లపై స్టిక్కర్లు వేయడం, నెంబర్లను మార్చడం చట్టరీత్యా నేరం. తల్లిదండ్రులు తమ పిల్లలు నడిపే వాహనాలకు నెంబర్ ప్లేట్లు ఉన్నాయో లేదో గమనించాలన్నారు. నగరంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలం దరూ పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# చీటింగ్ కేసుల పురోగతిపై సీపీ సమీక్ష

**-హనుమాన్ జయంతి బైక్ ర్యాలీకి పటిష్ట బందోబస్తుకు ఆదేశం**

**చురకలు క్రైమ్ ప్రతినిధి, కరీంనగర్,ఏప్రిల్ 01 :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం టౌన్ డివిజన్ పోలీసు అధికారులతో పోలీస్ కమిషనర్ గౌష్‌ఆలం సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న నేరాల విచారణ గురువారం నగరంలో జరగ నున్న హనుమాన్ జయంతి వేడుకల భద్రతపై



కీలక ఆదేశాలు జారీ చేశారు.

**చీటింగ్, ఫోర్జరీ కేసులపై ఆరా :** నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్ల లో పెండింగ్‌లో ఉన్న చీటింగ్ మరియు ఫోర్జరీ కేసుల పురోగతిని సీపీ గారు సమీక్షించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా విచారణను వేగ వంతం చేయాలని,సాంకేతిక పరిజ్ఞానా న్ని వాడుతూ పక్కా సాక్ష్యాధారాలతో ఛార్జ్ షీట్లు దాఖలు చేయాలని అధికారులను ఆదేశించారు.

**హనుమాన్ జయంతి బైక్ ర్యాలీ - భద్రతా చర్యలు:** నగరంలో చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించ తల పెట్టిన బైక్ ర్యాలీదృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సీపీ సూచించారు. ర్యాలీ సందర్భంగా సామాన్య ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలి. అవసరమైన ప్రాంతాల్లో ముందస్తుగా ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టాలని టౌన్ ఏసీపీని ఆదేశించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నిరంతరం నిఘా ఉంచాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్,అడిషనల్ డీసీపీ వెంకట రమణ,టౌన్ ఏసీపీ వెంకట స్వామి, ఇన్‌స్పెక్టర్లు రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, తిరుమల్, ఎస్సైలు భాస్కర్ రెడ్డి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ పాపం ఈటలదే

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 1 :** హుజురాబాద్ లో డంపింగ్ యార్డ్ పాపం ఆనాటి ఎమ్మెల్యే ప్రస్తుత మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ దేనని, నాటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం దానిని ప్రతిపాదించిందని డబ్బుల కోసం ఈటెల కక్కుర్తి పడ్డారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నేత తిప్పారపు సంపత్ ఆరోపించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇందులో నాటి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ తో పాటు నాటి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి హస్తం ఉందని ఇక్కడ డంపింగ్ యార్డ్, ప్లాంట్ ఏర్పడడానికి వారే కారణం అని సంపత్ ఆరోపించారు. ఈటెల రాజేందర్ ఎమ్మెల్యేగా,మంత్రిగా ఉన్న సమయం లోనే దీనికి బీజం పడిందని, బిజెపి ఉన్నత శ్రేణి నాయకులు కూడా డంపింగ్ యార్డ్ విషయంపై స్పందించకపోవడం దారుణమని ఆయన విమర్శించారు. హుజురాబాద్‌లో డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని అడ్డుకు నేందుకు కాంగ్రెస్ పార్టీ నేతలుగా తాము ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని



తెలిపారు. ప్రజలు ఈటల, కౌశిక్ రెడ్డి వైఖరిని అర్థం చేసుకోవాలని కోరారు.

## నేడు జరగనున్న వంట వార్పును విజయవంతం చేయాలని ఆర్టిజన్ ఉద్యోగులకు పిలుపు



**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 01 :** కరీంనగర్ జిల్లా విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగులు కార్మికుల సమస్యలపై,ఎస్పీ సర్కిల్లో వంట వార్పు కార్యక్రమాన్ని గురువారం జిల్లా కేంద్రంగా పెద్దఎత్తున చేపట్టనున్నారు. ఆర్టిజన్స్ ఉద్యోగులు 1535 విద్యుత్ కార్మికులు,అనుమాన్య, పీస్ రేటు ఉద్యోగులు సమైక్యంగా కలిసి,రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వంటావర్పు కార్యక్రమాన్ని నిర్వహించ నున్నారని ,వంటావార్పు కార్యక్రమాన్ని ఆర్టిజన్ ఉద్యోగులు విజయవంతం చేయాలని,టీవీ ఏఈ జాక్ ట్రాన్స్కో వైస్ చైర్మన్ వూట్ల ప్రభుదాస్ ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు.

## పేదల కోసమే ప్రజా ప్రభుత్వం

**-ప్రజాభవన్లో కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఏప్రిల్ 01 :** రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలో కొనసాగుతున్న ప్రజా ప్రభుత్వం పేదల కోసమే పని చేస్తున్నదని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం ఎల్ఎండి కాలనీలోని ప్రజాభవన్ లో తిమ్మాపూర్ మండలానికి చెందిన 27 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు పేద, మధ్య తరగతి వర్గాలకు కొండంత అండగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ పథకాల ద్వారా లక్షా నూటపదహారు రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. అర్హులైన కుటుంబాలకు ఈ పథకాల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. పేద ఆడ పడచులు పెళ్లిళ్లకు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం పథకాలను అమలు చేస్తున్నదని ఆయన వివరించారు. ఈ పథకాలు పేదలకు ఎంతోలాభదాయకంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల తాహసిల్దార్ కర్ర శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బండారి రమేష్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, మాజీ ఎంపీపీలు శ్రీగిరి రంగారావు,కుంట రాజేందర్ రెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, పొన్నాల సంపత్, గొట్టిముక్కల సంపత్ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, పాలు రాము,రమేష్,నరేందర్ రెడ్డి,చింతల తిరుపతి రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రవీందర్ లక్ష్మారెడ్డి, రెవెన్యూ సిబ్బంది ఎం జ్యోతి,ఆర్.రమేష్ జీపీఓ రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేలరాలిన ఎర్ర మందారం

**-ఎర్రజెండాలతో అంతిమయాత్ర...హాజరైన సిపిఐ,సిపిఎం నాయకులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 01 :** వీర్నపల్లి మండలకేంద్రంలో ఇటీవలే మరణించిన సిపిఐ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జంగం అంజయ్యకు కమ్యూనిస్టు పార్టీ నాయకులకు ఘన నివాళులు అర్పించారు మృతదేహంపై ఎర్రజెండాలు కప్పి జోహార్లు అర్పించారు,ఎర్రజెండాలు పట్టుకొని కళాకారులు పాటలు పాడుతూ అంతిమయాత్రలో వందలదిగా కదిలారు,కమ్యూనిస్టు నాయకులు మాట్లాడుతూ జంగం అంజయ్య కడవరకు పేదలకోసం కొట్లాడినా వారని అన్నారు ఇలాంటి వారిని కోల్పోవడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్,సీపీఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్ స్థానిక సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న-అరుణ్ కుమార్ సీపీఐ నాయకులు గుంటి వేణు,ప్రజా గాయకులు గజ్జల అశోక్,కమ్మరి తిరుపతి,మాట్లా అశోక్ సీపీఐ నాయకులు సిపిఎం నాయకులు సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గిరిజన విద్యార్థుల మధ్య మంత్రి అడ్లూరి జన్మదిన వేడుకలు

**-పాఠశాల పదవ తరగతి ఆఫ్ గ్రేడ్‌కు హామీ**



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,ఏప్రిల్ 01 :** రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం ఆయన జన్మదిన వేడుకలను ధర్మపురి నియోజక వర్గంలోని ధర్మారం మండల కేంద్రం మినీ గురుకుల పాఠశాల గిరిజన విద్యార్థుల మధ్య కేకు కత్తిరించి ఘనంగా జరుపుకున్నారు. మంత్రి అడ్లూరికి పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఘనస్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. అనంతరం మినీ గురుకుల పాఠశాలలో అదనపు తరగతి గదులు నిర్మాణానికి శంకు స్థాపన చేయడంతో పాటు నూతన కిచెన్ షెడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలప్రజలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత కల్పిస్తుందని తెలిపారు.ఇందులో భాగంగా ధర్మపురికి రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరి చేసినట్లు తెలిపారు.వచ్చే విద్యాసంవత్సరం ధర్మారం మినీ గురుకులంలో పాఠశాలలో పదవ తరగతి వరకు అప్గ్రేడ్ చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.రాజకీయంగా తొలిసారి అవకాశం కల్పించిన ధర్మారం మండలంపై తనకు ప్రత్యేక గౌరవం ఉందని,గెలిచినా ఓడినా మండల ప్రజలు తన వెన్నంటి ఉన్నారన్నారు. ధర్మారం మండలా నికి ఇప్పటికే ఐటిఐ కళాశాల మంజూరు చేశామని, రానున్న రోజుల్లో డిగ్రీ కళాశాల మంజూరుకి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా గురుకుల పాఠశాల విద్యార్థులకు సైకిళ్ళతో పాటు పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను మంత్రిఅందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# దశలవారీగా గొల్లపల్లి మండల సమస్యలను పరిష్కారిస్తా

**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 1 :** గొల్లపల్లి మండల కేంద్రంలోని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం గొల్లపల్లి మండల కేంద్రంలోని నల్లగుట్ట వద్ద ప్రజల సౌకర్యార్థం నూతన రేషన్ స్టాక్ పాయింట్ ను మంత్రి అడ్లూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం నల్లగుట్టలో నూతన రేషన్ స్టాక్ పాయింట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. త్వరలోనే బయోమెట్రిక్ ద్వారా పూర్తిస్థాయి రేషన్ దుకాణం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి పేద ప్రజలు సన్న బియ్యం తినాలని ఆలోచనతో రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేయడం జరిగిందని, గొల్లపల్లి మండల కేంద్రంలోని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. గొల్లపల్లిలో యువత కోసం నూతన స్టేడియం నిర్మాణం చేస్తామని, స్మశాన వాటిక రోడ్డు పనులు పూర్తి చేస్తామని, మండల కేంద్రంలో నిలిచిపోయిన సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేస్తామని మంత్రి అడ్లూరి తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో సొంతింటి కల నెరవేరిన వేళ

**-పేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఇందిరమ్మ పథకం**

**-ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి**

**-సీఎం రేవంత్ రెడ్డికి మరియు రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక ధన్యవాదములు**



**చురకలు విలేఖరి,చిగురుమామిడి ఏప్రిల్ 01 :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన ఇళ్లలో కొత్త వెలుగులు నింపాయని,ఎన్నో ఏళ్ల సొంతింటి కల నిజం కావడంతో పేద ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం గునుకులపల్లే గ్రామంలో ప్రజా ప్రభుత్వంలో భాగంగా ఇందిరమ్మ పథకం లబ్ధిదారులు బరిగెల మమత రాజుల గృహప్రవేశం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ గృహప్రవేశం కార్యక్రమానికి హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు.అనంతరం పలువురు మాట్లాడుతూ కొన్నేళ్లుగా పూరిగుడిసెల్లో, అద్దెఇళ్లలో నివసించిన వారు ఇప్పుడు శాశ్వత ఇందిరమ్మ ఇళ్లలోకి ప్రవేశిస్తూ,కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని చెప్పారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఎలాంటి అవినీతి అక్రమాలు లేకుండా పార్టీలకతీతంగా పేదలను గుర్తించి 5లక్షలు రూపాయలు విడుదలవారీగా మంజూరు వస్తున్నట్లు చెప్పారు.పేదలకు డబల్ బెడ్ రూములు ఇస్తామని హామీలు ఇచ్చి 15ఏండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం పేదప్రజలను మోసం చేసిందన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరితగిన నిర్మాణం పూర్తి చేసుకోవాలని వారు కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న సొంతింటి కల తీరడంతో,తమ కష్టాలు తీరాయని, గౌరవప్రదమైన జీవితం గడపడానికి ఈ ఇళ్లు ఎంతో సహాయ పడుతుందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి,మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్,సర్పంచ్ గునుకుల మధు సూదన్ రెడ్డి,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు మార్క రాజ్ కుమార్,ఇందుర్తి సర్పంచ్ చింతపుల నరేందర్, ఓగులాపూర్ సర్పంచ్ గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి,హౌసింగ్ ఏఈ విజయలక్ష్మి,గ్రామపంచాయతీ కార్యదర్శి బండారి అరుణ్ కుమార్,ఉపసర్పంచ్ గునుకుల లతఅశోక్ రెడ్డి,డీసీసి జిల్లా సభ్యుడు చిట్టుమల్ల రవీందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పూదరి వేణు గౌడ్,చిట్యాల బాల్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు కూన బాలయ్య,డైరెక్టర్లు బోడిగ పరుశరాములు,ఎండి కుతుబుద్దిన్,కాంగ్రెస్ నాయకులు వెన్నం రాజిరెడ్డి,కూనచ్చుల మహేందర్ ముదిరాజ్ ,వార్డు సభ్యులు బరిగేల మోహన్,కూన రాజయ్య,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాషాయమైన కొండగట్టు



**-వైభవంగా హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు**

**-కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసిన పోలీస్ యంత్రాంగం**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 1 :** జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న సన్నిధిలో హనుమాన్ చిన్న జయంతి వేడుకలు బుధవారం తెల్లవారుజాము నుండి ప్రారంభమయ్యాయి. తెల్లవారు జామునుండే హనుమాన్ దీక్షాపరులు భక్తులు కాలి నడకన కొండగట్టుకు చేరుకొని కోనేరులో స్నానమాచరించి క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు. ఆలయ అధికారులు భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. తెలంగాణ నుండే కాకుండా ఆంధ్ర ప్రదేశ్, ఛత్తీస్గడ్, మహారాష్ట్ర, రాష్ట్రాల నుండి భారీ సంఖ్యలో భక్తులు కొండగట్టుకు చేరుకుంటున్నారు.

**జనసంద్రంగా కొండగట్టు...**

హనుమాన్ దీక్షాపరుల రాకతో కొండగట్టు కిక్కిరిసిపోయింది. మాల విరమణ కోసం భక్తులు బారులు తీరారు. వై జంక్షన్ నుండి వాహనాల రద్దీ ఏర్పడింది. ట్రాఫిక్ జామ్ కలగకుండా కొండగట్టు వై జంక్షన్ నుండి జెఎన్టియు వరకు పది పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో తాగునీటి సౌకర్యం కోసం 20 చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. జై శ్రీరామ్ నినాదాలతో భక్తులు కాషాయ జెండాలు పట్టుకొని కొండగట్టుకు రావడంతో గుట్ట మొత్తం కాషాయమయంగా మారింది.

**వేడుకల్లో అపశృతి....**

బుధవారం తెల్లవారుజామున భక్తుల నీడ కోసం వేసిన చలవ పందిర్లు కూలిపోవడంతో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. కోనేరు పక్కన ప్రతి జయంతి సందర్భంగా తల నీలాలు సమర్పించే భక్తుల కోసం ప్రత్యేకంగా చలువ పందిరి వేస్తారు. ఈ క్రమంలో ఆలయ అధికారులు రెండు రోజుల క్రితం చలువ పందిర్లు వేశారు. కానీ నాసిరకమైన పందిర్లు ఏర్పాటు చేయడంతో చిన్నపాటి గాలి వానకే బుధవారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో దాని కింద విధులు నిర్వహిస్తున్న నాయిబ్రహ్మణులకు, హనుమాన్ భక్తులకు గాయాలయ్యాయి.వీరిని హుటాహుటిన జగిత్యాల ఆసుపత్రికి తరలించి ట్రీట్మెంట్ అందించారు.బుధవారం అర్ధరాత్రి నుండి భక్తుల రాక ఎక్కువగా ఉండడంతో పోలీసు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. నేటి జయంతి సందర్భంగా సుమారు లక్ష మంది స్వామి వారిని దర్శనం దర్శించుకునే అవకాశం ఉండడంతో ఆలయ అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు.



